# శూర్పణక విరహం (5)

## (లేక [అ] హింసాయుత ప్రేమ సిద్ధాంతము)


---

రావణాబ్రామిన్ గురించి "లవ్ మేకింగ్ మేడ్ డిఫికల్ట్" అనే మోడల్ లవ్ లెటర్స్ నాలుగో నెంబరు వ్యాసంలో టెక్నికల్ మిస్టేకొచ్చి పడింది పానకంలో పుడకలాగ. ప్రేమ పాకాన పడుతున్నపుడు పానకంలో పుడకలు తప్పవు మరి, రావణాసురుడికి పది తలలూ ఇరవై చేతుల్లూ....పదికి నేను డిస్కౌంటిచ్చేశాను. చూశారా తప్పులో ఎలా కాలేశానో....ఉండండి కాళ్ళు కడుక్కొస్తాను. అంచేత మీరంతా ఏకగ్రీవంగా రావణాసురుడి చేతుల విషయంలో నా అజ్ఞానాన్ని క్షమింపచేసినట్లే కదా! అస్సలిలాటి సబ్జక్ట్స్ గురించి విపులంగా గ్యాస్ కొడుతూంటే శ్రీరామనవమికి దేవార్చ్నగా బెల్లం పానకం తాగుతున్నట్లుంటుంది, మీ ఇంట్లో గ్యాస్‌స్టవు వుందా, లేదా? మా ఇంట్లోనూ లేదులెండి. ఎందుకడిగానంటారా—మండోదరి ప్రణయ వృత్తాంతంలో అంత ఫెంటాస్టిక్‌గా (అంటే తీవ్రంగా ఊహించి అభూత కల్పన — బూతు కల్పన కాదు) చేయటం నబూతో అని మీరనుకుంటారు కదూ—వాట్సార్! మీ రింటింటి పజ్యాలు చదవలేదా. అందులో చిన్న "క్లూ" దొరికితే కొట్టేశాను, చేసిన పాపం చెబితే పోతుంది.

అసలు రాక్షసులు కామరూపులు కదా— వాళ్ళిష్ట మొచ్చిన రూపం ధరించి వాళ్ళిష్ట మొచ్చినట్లు విలాస క్రీడల మునిగి తేలగల్రు— పది తల కాయలూ పదిచేతుల్తో రావణా బ్రామిన్‌ని వూహించి, నువ్వు కంగారుపడి యితరుల్ని కంగారు పెట్టడం బావులేదే ఇడియట్ అని మావారు చాటుగా కూకలేశారు. అప్పుడు నేనన్నాను మీరు గ్యాస్‌స్టవ్ కొనలేరు కనుక సొంత గ్యాస్‌తో "ఇల్లాలి కలలవంట, ఇల్లాలి ముచ్చట్లతో వంట" వండే స్తున్నాను— టేక్ కేర్ అన్నాను. అప్పుడు మా వారన్నారు గదా ప్రతి స్త్రీ ఒక గ్యాస్‌స్టవ్, ప్రతి పురుషుడూ ఒక మ్యాచ్‌బాక్స్ అన్నారు. చాల్లెండి నోరుమూసుకోండి అన్నా. కమింగ్ టు ది అజెండా —

కార్యక్రమంలో మండోదరి ప్రణయ వృత్తాంతం గురించి చెప్ప డము జరిగిపోయింది కనుక అక్కడనుంచి సరాసరి "శూర్పణక విరహం" దగ్గరకొస్తే సరి, శూర్పణకని చుప్పనాతి అని మనం అంటున్నామా ? షీయీజ్ ఫ్రీలవ్ సొసైటీ మెంబరుగా మీకు కనపడ్డంలేదూ రామా ఈజ్ ఎ చాదస్తప్పురుషుడు—శూర్పణకలాటి సొసైటీ లేడీలంటె అతనికి ఒళ్ళు మంట. సాక్షాత్తూ దశకంఠుని సిస్టరయిన శూర్పణక "అగ్లీగాళ్" అంటే మీరెలా నమ్మారు? అంత గొప్పవాడి చెల్లెల్ని అవమానించటం రైటా - రాంగా? రాంగే-రాంగున్నర—వనిత తనంతతా వలచి వచ్చిన శుల్కాన కాదెయెరికిన్ అన్నారు కవ్సు - శూర్పణక రాముడితో లవ్వాడబోయింది. లక్ష్మణుడు ముక్కూ చెవులూ కోసి పంపించాడు. దాంతో శూర్పణక తన చుప్పనాతితనం బైట పెట్టుకుంది. రావణుడికి చెప్పి రెచ్చకొట్టి సీతను ఎత్తుకురమ్మంది. ఇలా చేయకుండా శూర్పణక శ్రీరామునికి మైడియ్యర్ రామా—అని లవ్‌లెటర్స్ ఉత్తరం మీ దుత్తరం, ఉత్తరం మీ దుత్తరం బనాయించి వుంటే ముక్కూ చెవులూ తెగకపోను. కరస్పాండెన్స్ ఎక్కడో అక్కడ క్లోజవును, రామరావణ యుద్ధమనేది అసల్జరిగేది కాదు. శూర్పణక "స్వేచ్ఛా ప్రణయాన్ని రాము డంగీకరించక త్రోసి పుచ్చడం వలన కొంపలంటుకుపోయాయి. లక్ష్మణుడు శూర్పణకను సంతోషపెట్టి

వుంటే ఆ అమాయకురాలు లంకకు వెళ్ళిపోయి ఇంత ఫోర్స్‌తోనూ దశ కంఠుడికీ రామలక్ష్మణ్స్‌కి స్నేహం కలిపేసును. తెలుగు సినిమాల్లో సిస్టర్ సెంటిమెంటులాగ. రావణాసురుడి సిస్టర్ సెంటిమెంట్ సీతాపహరణానికి దారితీసింది. అయినా శివధనుర్భంగమప్పుడు కూడా ఒక డోస్ తిన్నాడు కదా—తిన్నది మర్చేపోయాడు. శూర్పణక లవ్‌లెటర్ రాసినా, లక్ష్మణుడు ఆవిడను మర్యాదచేసి పంపినా డామిట్—కథ అడ్డం తిరిగేది. శూర్ప



ణక ముక్కూ- చెవులూ కోయటం సీతారామ లక్ష్మణులు ప్రదర్శించిన బ్యాడ్‌టేస్ట్‌కు నిదర్శనం. శూర్పణకే రచయిత్రి అయితే ఆవిడ రామాయణం మరోలా రాస్తుంది. రావణుడు కూడా సిస్టర్‌ని అలా దేశంమీదకు వదిలేయకుండా పెళ్ళిచేసి కాపరానికి పంపించి వుంటే లేనిపోని "ఆడ తగూ" వచ్చివుండేది కాదు. సింపుల్ థింగ్స్ సింపుల్‌గా చేయక పోవటం వలన అన్నీ యమ కాంప్లికేటయి గందరగోళ మైపోతాయని మనం తెలుసుకోవాలి రామాయణం చదివి.

మన పురాణ కాలంలోనూ ప్రబంధాలలోనూ అక్కడా అక్కడా ఉమాపతి మాత్రలలాగ లవ్‌లెటర్స్ కనబడ్తాయి వెదికితే — అప్పుడు అన్నీ చిలకరాయబారమనీ, హంస రాయబారమనీ పక్షుల్ని ప్రేమా థామా కలాపాలకు చక్కగా శాస్త్రోక్తంగా వినియోగించుకున్నారు. రుక్మిణీదేవి మరీ చాదస్తపు బ్రాహ్మడ్ని పంపించింది శ్రీకృష్ణ పరమాత్మ దగ్గరకు— అలా పంపించి "ఏమా భూసురుడేగెనో నడుమ మార్గశ్రాంతుడై డస్సెనో...." అని బెద్ద కంగారు పడిపోయింది. రామబాణాల్లాటి ప్రేమ లేఖలు వ్రాయటం నవ్యులకే చెల్లింది. శృంగారం మోతాదు మించినపుడు, విరహం ప్రకోపించినపుడు "లవ్‌లెటర్స్" ఆ తాపాన్ని అటు దిటూ ఇటు దటూ సర్దుబాటు చేసేందుకు బహు ఉపయోగంగా వుంటాయి.

వెనకటికి కొందరు కుర్రాళ్ళు పోస్ట్‌మేన్ ఆట ఆడుకుంటూ వాళ్ళ అమ్మా నాన్నా రాసుకున్న లవ్‌లెటర్స్‌ను పట్టికెళ్లి యింటింటికి పంచారట మీకు ఉత్తరం వచ్చిందంటూ — అలాటి అఘాయిత్యాలు జరక్కుండా ప్రేమలేఖల్ని పాలడబ్బాలో పెట్టి సీలువేయించి కాశీగంగలాగ పడకగదిలో మంచంక్రింద ట్రంకు పెట్టెలో పెట్టి తాళంవేయాలి.

చాలామంది ఆడవాళ్ళు ప్రేమలేఖల్ని పొయ్యిలో పడేస్తూంటారు. చదువుకున్న తరవాత వాటిని దాచుకుందుకు బొడ్లోనో జాకెట్లోనో తప్ప యితరత్రా తమదని చెప్పుకునే సెక్యూరిటీ లేనందు వలన, చాలా ఉత్తరాలకు నీళ్ళపొయ్యో, కాఫీ కుంపటో గతి అవుతున్నది. కాలేజీ అమ్మాయిలు యిప్పుడిప్పుడు నోటు పుస్తకాలలోనూ టెక్స్ట్ బుక్స్‌లోనూ దాస్తున్నారనుకొండి. ప్రణయం పాకానపడి పెళ్ళయితే సరేసరి. లేకపోతే వీపు బద్దలవుతుంది - కారల్‌మార్క్స్ కూడా ప్రేమ గీతాలు, ప్రేమలేఖలూ వ్రాశాడు. మరి మన గాంధీగారు కస్తూరి బాకు ఉత్తరాలు రాసేవారో లేదో తెలీదు. ప్రేమలో కించిత్తు హింస వుంది.

ఆ హింస లేకపోతే వారికి ఆనందం ఎక్కడిది ? కాని దాన్ని

పాపం అని అంటే మాత్రం కోపంవస్తుంది. పాపంలోంచేకదా పాపలు... సృష్ట్యాదినుంచీ ఈ లోకం ఈ పాపం చేస్తూనే వుంది. పుత్రపౌత్రాభివృద్ధిరస్తు- దీర్ఘసుమంగళీభవ అంటే ఏవిటి? అవన్నీ చేయకుండా వుండటం పుణ్యమైతే ఈ లోకంలో యింతమంది కల కల లాడుతూ వుండకనే పోదురు. అంచాత లవ్ లెటర్స్ వ్రాయటం పుణ్యకార్యమని, పాపకార్యం ఎంతమాత్రం కాదనీ, కాని అది ఎవరికి వ్రాస్తున్నామో అన్న సంగతి మాత్రం కొంచెం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుందని నొక్కి-వక్కాణిస్తున్నాను. లవ్ లెటర్ రైజింగ్ మేడీ ఝ చేయకపోయినట్లయితే లవ్ మేకింగ్ మేడ్ డిఫికల్ట్ అవుతుంది. అబ్బ! ఏవిటండీ నెత్తిమీద కొడతారు అంటచేత్తో...డోంట్ బి సిల్లీ!